వారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-10-2025, శనివారం



## బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, అక్టోబర్11:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి వేడెక్కింది. తాజాగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన జీవో 9పై తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని సవాలు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కీలక సమావేశంలో, ఈ అంశాన్ని సుప్రీంకోర్టు ముందు ఉంచాలని నిర్ణయించబడింది. దీనికి అవసరమైన చట్టపరమైన చర్యలను తీసుకునేందుకు అటార్నీ జనరల్, అడ్వకేట్ జనరల్‌లతో ప్రభుత్వం చర్చలు జరిపింది. అభిషేక్ మను సింగ్వి, సిద్ధార్థ దవే వంటి రిజర్వేషన్లపై ప్రావీణ్యం కలిగిన అడ్వకేట్‌లతో వాదనలు వినిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. తాజాగా బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఆర్డర్ కాపీ వెలువడింది. ఈ కాపీ ప్రకారం జీఓ 9,41,42 ల పై హైకోర్టు స్టే విధించింది. ట్రిపుల్ టెస్టు పాటించకపోవడం పై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించి ఉండడాన్ని తప్పుబట్టింది. తదుపరి విచారణ డిసెంబర్ 3 కు వాయిదా వేసింది. వికాస్ కృష్ణా రావు గవాలి, రాహుల్ రమేష్ వాగ్ కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులను హైకోర్టు పరిగణలోకి తీసుకున్నది. కాగా హైకోర్టు జీవో 9పై స్టే విధిస్తూ, 2 వారాల్లో పిటిషనర్లు కౌంటర్ దాఖలు చేయాలని, అలాగే 4 వారాల్లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా తదుపరి >>2

# 2047 నాటికి నంబర్ వన్ గా ఎ.పి-చంద్రబాబు





**విజయవాడ, అక్టోబర్11:** ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన ప్రకటన చేశారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం, విశాఖపట్నంలో గూగుల్ ఆధ్వర్యంలో అత్యాధునిక (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) డేటా సెంటర్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా విశాఖపట్నం దేశంలోని టెక్నాలజీ మ్యాప్‌పై కొత్త గుర్తింపును పొందనుందని సీఎం తెలిపారు. గూగుల్ పెట్టుబడులతో పాటు అనుబంధ కంపెనీలు కూడా రాష్ట్రంలో అవకాశాలను అన్వేషిస్తున్నాయని చెప్పారు. ఇది రాష్ట్ర యువతకు భారీ ఉద్యోగ అవకాశాలను, సాంకేతిక అభివృద్ధికి బలమైన వేదికను అందిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలో పర్యటించిన సందర్భంగా సీఎం విశ్వసముద్ర గ్రూప్ పెట్టుబడులతో రూపొందిన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. రామాయపట్నంలో త్వరలోనే సంస్థ భారీ పెట్టుబడులు పెట్టబోతోంది. పరిశ్రమలు, పోర్టులు, డేటా సెంటర్లు, ఇన్నోవేషన్ హబ్‌లు–ఇవన్నీ కలిసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కొత్త స్థాయికి తీసుకెళ్తాయి" అని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఏర్పడిందని, పారదర్శకత మరియు సాంకేతిక ఆధారిత పరిపాలనతో పెట్టుబడిదారుల విశ్వాసం పెరుగుతోందని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు భవిష్యత్ దృష్టిని వివరిస్తూ, 2047 నాటికి భారత్ ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో నిలుస్తుంది. అప్పటికి ఆ దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ రాష్ట్రంగా అవతరిస్తుంది"అని స్పష్టం చేశారు. యువతలో ఉన్న ప్రతిభ, నైపుణ్యం, ఆవిష్కరణ శక్తి దేశాన్ని ముందుకు నడిపిస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, సాంకేతిక విద్య, మరియు మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రపంచాన్నే శక్తి మన పిల్లల్లో ఉంది, వారిని సరికదమలో నడిపించడం నా లక్ష్యం"అని సీఎం ఉత్సాహంగా అన్నారు.



## రుషికొండ భవనంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ

**విజయవాడ, అక్టోబర్11:** సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ ముగిసింది. రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ భవనాన్ని ప్రయో జనకరంగా వినియోగించేందుకు సిఫార్సులు చేశారు. భేటీలోమంత్రులు పయ్యావుల కేశవ్, డీబీవీ స్వామి, కందుల దుర్గేష్‌పాల్గొన్నారు. భవనం నిరుపయోగంగా ఉండటం వల్ల ఖర్చులు భరించాల్సి వస్తోందని మంత్రులు తెలిపారు. నెలకు రూ. 25 లక్షలు విద్యుత్ ఛార్జీలు, మెయిం టెన్స్ ఖర్చులు పెట్టాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈఅంశంపై ప్రతిపాదనలు, సలహాలను పరిశీలించారు. ఆతిథ్యరంగానికి హోటల్ నిర్వహణ వంటి సలహాలపై >>2

## నోబెల్ శాంతి బహుమతిని తిరస్కరించిన వ్యక్తి ఎవరంటే?



ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమతులు ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో ఎవరికి ఇవ్వబడతాయో అనేది చాలామందికి ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెడిసిన్, సాహిత్యం, శాంతి వంటి విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, కమిటీ ఆవిజేతలను ప్రకటిస్తూ ఉంటు ంది. అయితే ఈ సంవత్సరం అందరి దృష్టి ప్రత్యేకంగా నోబెల్ శాంతి బహుమతి వైపుకు ఉన్నది. ఎందుకంటే, ఈసారి నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా అభ్యర్థిగా నిలిచారు. తాను పలు దేశాల మధ్య తలెత్తిన యుద్ధాలను ఆపానని. కనుకు తనకు తప్పకుండా నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ట్రంప్ కోరుతూ వచ్చారు. అలానే పలు దేశాలతో తనపేరును సిఫారసు చేయించుకున్నారు. అయినా సరేఆయనకు నోబెల్ శాంతి బహుమతి దక్కలేదు. వీరంతా శాంతి బహుమతి కోసం ఇంతలాఎదురు చూస్తుంటే. ఒకరుమాత్రం నోబెల్‌శాంతి బహుమతిని తిరస్కరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. నోబెల్ శాంతి బహుమతిని తిరస్కరించిన వ్యక్తి 2025 సంవత్సరానికి సంబంధించి. వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కు నోబెల్ శాంతి బహుమతి ఇస్తున్నట్లు కమిటీ



ప్రకటించింది. ఇదిలా ఉంటే.. ఆయన ఎవరు.. ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే. నోబెల్ శాంతి బహుమతిని తిరస్కరించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు వియత్నాంకు చెందిన విప్లవకారుడు, దౌత్యవేత్త, రాజకీయవేత్త అయిన లె డక్ థోను. నోబెల్ బహుమతుల చరిత్రలో శాంతి బహుమతిని తిరస్కరించిన ఏకైక వ్యక్తిగా థోను నిలిచిపోయారు. ఫ్రాన్స్ ఓటమి తర్వాత వియత్నాం రెండుగా విభజించబడింది. ఉత్తర వియత్నాంలో కమ్యూనిస్టులు పాలనాపగ్గాలు ఉత్తరవియత్నాంలో కమ్యూనిస్టులు పాలనా పగ్గాలు చేపట్టగా. దక్షిణ వియత్నాం లోని ప్రభుత్వానికి అమెరికాకుమద్దతిచ్చింది. కానీ ఉత్తర వియత్నాంలో కమ్యూనిస్టుల పాలనను చూసి. దాని చుట్టు పక్కల ఉన్న దేశాలు కూడా కమ్యూనిస్టు పాలననే కోరుకుంటాయన్న >>2

## భవిష్యత్తులో భారతదేశం అంతరిక్షంలో నంబర్ వన్గా ఉండాలి



**బొబ్బిలి(విజయనగరం జిల్లా), అక్టోబర్ 11:** భవిష్యత్తులో భారతదేశం అంతరిక్షంలో ప్రపంచ పటాలలో నెంబర్ వన్గా ఎదగడానికి వడివడిగా అడుగులు వేస్తున్నామని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ మూడవ లాంచ్ డైరెక్టర్ పి. శ్రీనివాస్ అన్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి రాజా కళాశాలలో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో అంతరిక్ష వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమికి అతీతంగా జీవించగలిగే మనిషి అంతరిక్షంలో కూడా జీవించడానికి భవిష్యత్తును ఉత్తేజపరిచే కార్యక్రమాలపై మన సైంటిస్టులు పరిశోధనలు జరుపుతున్నారని అన్నారు. దేశానికి యువశక్తి కృషి ఎంతైనా ఉందని శాస్త్ర పరిశోధనా రంగాలలో మరింత లోతైన అధ్యయనం సాధించే విధంగా విద్యార్థులు ఇప్పటి నుంచే భవిష్యత్ ప్రణాళికలు వేసుకొని అంతరిక్షంలో మనిషి జీవన విధానం పూర్తిస్థాయి అధ్యయనం సాగించిన నాడే ప్రపంచ పటంలో మన దేశం అత్యున్నతంగా నిలబడే రోజులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర సాంకేతిక రంగానికి మన వంతు కృషి చేసినప్పుడే అంతరిక్షాన్ని శోధించడం అంత కష్టమేమి కాదని అన్నారు. నాడు ఆకాశం పైకి వెళ్ళడానికి సాహసించాం నేడు దాని వెనుక ఏముందో శోధిస్తున్నామని అన్నారు. మనిషి జీవనానికి ఇక్కడ యోగ్యత ఉందా లేదా అన్న అంశంపై కృషి చేస్తున్నామని అన్నారు. చంద్రయాన్ మంగళయాన్ మిషన్ ద్వారా రెడ్ ప్లానెట్కు చేరి భారత్ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఆదిత్య ఎల్ వన్ సూర్యుడిని పరిశోధించి భూమిని రక్షించడానికి దోహద పడిందన్నారు. ఈ నెలాఖరకు గగనయాన్ ప్రయోగం జరుగుతుందని దానికి ముమ్మర పనులు సాగుతున్నాయని దీనిద్వారా దేశానికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. భారతీయ అంతరిక్ష పరిశోధనలు ప్రపంచానికి తెలిసే విధంగా సాగుతున్నాయన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ స్కూళ్లలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్



**హైదరాబాద్, అక్టోబర్11:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్" రాష్ట్ర విద్యా రంగంలో మరో ముఖ్యమైన సంస్కరణగా నిలవనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి, అంటే 2026 జూన్ 12న స్కూళ్లు తిరిగి ప్రారంభమయ్యే రోజునుంచే, ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతి ఉదయం ఉచిత అల్పాహారం అందించనున్నారు. ఇప్పటికే ఈ స్కీమ్‌పై అన్ని విభాగాలు సమన్వయం చేసుకుంటూ తుది ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ చర్యతో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల్లో పోషకాహార లోపం తగ్గడమే కాకుండా, హాజరు శాతం కూడా గణనీయంగా పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం మెనూను దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం. వారంలో మూడు రోజులు రైస్ ఐటమ్స్ పొంగల్, కిచిడీ, జీరా రైస్, రెండు రోజులు రవ్వ ఐటమ్స్ గోధుమ రవ్వఉప్మా, బొంబాయి రవ్వ కిచిడీ, అలాగే ఒక రోజు బోండా ఇవ్వాలని నిర్ణయించబడింది. ఆహార పదార్థాలు రుచిగా, పోషక విలువలు అధికంగా ఉండేలా నిపుణుల సలహాతో మెనూ రూపొందించారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రతి పాఠశాలలో భోజన సదుపాయాల కోసం ప్రత్యేక కిచెన్లు, వంట సిబ్బంది, మరియు పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని కేవలం ఆహార పంపిణీగా కాకుండా, విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధి మరియు విద్యా ప్రోత్సాహం దిశగా ఒక సమగ్ర చర్యగా పరిగణిస్తున్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో క్లాస్‌రూమ్‌లో కూర్చోబెట్టడం కాదు, స్ఫూర్తితో నేర్చుకునే వాతావరణం కల్పించాలి"అన్న దృష్టితో ఈ పథకాన్ని రూపకల్పన చేశారు. ఇప్పటికే మిడ్‌డే మీల్" పథకం విజయవంతంగా నడుస్తుండగా, బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్" దానికి పూరకంగా మారనుంది. దీని ద్వారా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు మరింత సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే దిశగా మరో పెద్ద అడుగు వేయనున్నాయి.

## 14న రాష్ట్ర బంద్: బిసి సంఘాల పిలుపు




**హైదరాబాద్, అక్టోబర్11:** ఈనెల14న రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు బిసిసంఘాలు పిలుపు నిచ్చాయి. బిసి రిజర్వేషన్ల అంశంలో స్టేకు నిరసనగా చేపట్టే రాష్ట్ర బంద్ కు రాజకీయాలకు అతీతంగా అందరూ కలసిరావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం బిసి భవన్లో జరిగిన 14 బిసి సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టుతీర్పు పై బిసిలు జీర్ణించు కోలేకపోతున్నారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అనుమానాలున్నాయని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్నికలను నిలిపి వేస్తూ స్టే ఇవ్వడం ఇదే మొదటిసారన్నారు. దీనికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా గట్టిపోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల సాధనకు ఎంతవరకైనా తెగించి పోరాడుతామన్నారు. నాలుగు వారాలు ఎన్నికలు వాయిదా వేస్తూ కోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని ఆర్. కృష్ణయ్య అన్నారు. ఇది బీసీల నోటికాడు అన్నంముద్దను లాక్కోవడమే"అన్నారు. గురువారం జడ్పిటీసి, ఎంపిటిసిల స్థానాలపై వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు >>2

## స్త్రీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్



**విజయవాడ, అక్టోబర్11:** బాలికలు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినా, సోషల్ మీడియాలో తప్పుగా పోస్ట్ చేసినా కఠిన చర్యలు తప్పవని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ హెచ్చరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా యూజీసీ ఉమెన్స్ స్టడీ సెంటర్, ఏపీ మహిళా కమిషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ పాతబస్తీ (వన్ టౌన్) లోని కేబీఎన్ కళాశాలలో స్పాట్ లైట్ సెషను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం రాయపాటి శైలజ మాట్లాడుతూ చిన్నారులు, బాలికలు, మహిళలు స్వేచ్ఛగా, సంతోషంగా జీవించే హక్కు కలిగి ఉన్నారని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. బాలికలు, మహిళలుచదువుకునే సమయంలో, ఉద్యోగ విధుల్లో ఉన్న సమయంలో ఎటువంటి భయంలేకుండా జీవితం కొనసాగించేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. >>2

## గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దు



**విజయవాడ, అక్టోబర్11:** పంచాయతీరాజ్ పరిపాలన సంస్కరణలపై ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిత్వశాఖను చూస్తున్న పవన్‌కళ్యాణ్ ప్రత్యేక దృష్టి. పెట్టారు. ఆయన చేసినపలు సంస్కరణలు, సూచనలకు శుక్రవారంరాష్ట్ర మంత్రివర్గసమావేశంలో ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రిపవన్ కళ్యాణ్ చొరవతో గ్రామపంచాయతీల్లో పారదర్శకతతో కూడినపాలన అందించేందుకు ఈనూతన విధానాలకురూపకల్పన చేశారు. మాజీరాష్ట్రపతిడా. అబ్దుల్ కలాం గారుపల్లెల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి, పౌరసేవలు సక్రమంగా అందేలా పాలన వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలని చెప్పారు. 10వేలు జనాభా దాటితే రూరల్ పంచాయతీలుగా గుర్తింపు ఆ స్ఫూర్తిని ఆచరణలోకి తీసుకువచ్చేలా సంస్కరణలకు పవన్‌కళ్యాణ్ శ్రీకారంచుట్టారుపంచాయతీరాజ్ పరిపాలన సంస్కరణలపై ఆయన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఈ శాఖల ఉన్నతాధికారులు, పంచాయతీరాజ్ వ్యవస్థపై అధ్యయనం చేసిన నిపుణులతో నాలుగు నెలలపాటు పలుదఫాలు చర్చలు చేశారు. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను ఇకపై రూర్బన్ పంచాయతీలుగా గుర్తిస్తారు. పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను రూర్బన్ పంచాయతీలలో కల్పిస్తారు. వీటి పరిధిలో 359 పంచాయతీలు వస్తాయి. నూతన విధానంలో గతంలో ఉన్న క్లస్టర్ విధానంరద్దుచేసిపంచాయతీలనునాలుగుగ్రేడ్లుగావర్గీకరించనున్నారు. పంచాయతీ కార్యదర్శి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారి (పి.డి.ఓ.) గా మార్పు చేశారు. స్వతంత్ర యూనిట్లుగా 13,351 గ్రామ పంచాయతీలు ఉంటాయి. ఈ గ్రామ పంచాయతీల్లో పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రస్తుతం అమలులో ఉన్న క్లస్టర్ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. >>2

## రూ.7.88 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్, అక్టోబర్11:** పెట్టుబడుల పేరుతో వాట్సాప్ లింకులు పంపి ఓ వ్యక్తి నుంచి 7.88 కోట్ల రూపాయలను కాజేసిన సైబర్ నేరగాళ్ల ఉదంతమిది. వివరాలుఇలావున్నాయి. నగరంలోని కెపిహెచ్బి ప్రాంతానికి చెందిన నగల వ్యాపారిని సత్యనారాయణ,వైశాలిఅనే ఇద్దరి నంబర్ల నుంచి పెట్టుబడులంటూ వాట్సాప్ లింకు వచ్చింది. ఫినాల్డో ఇండస్ పేరుతో వున్న ఇన్వెస్ట్మెంట్ ప్లాట్ఫాంలో స్టాక్ ట్రేడింగ్ పెట్టుబడులు పె డితే పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయని ఆశచూపారు. ఈ సంస్థ భారత్తో పాటు బ్రిటన్లలో పెద్దగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తోందని నమ్మించారు ఈ కంపెనీ వెబ్సైట్ను చూడాలని కోరారు. దీనికి స్పందించిన బాధితుడు మొదట 45 వేల రూపాయలు పంపగా కొన్ని గంటల్లోనే 15 శాతం లాభాలు వచ్చాయని చూపారు. ఈ మొత్తాన్ని విత్ డ్రాకు ప్రయత్నించగా కేవలం 8600 రూపాయలను మాత్రమే వచ్చాయి. మిగతా నగదు త్వరలోనే వస్తాయని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. ఈ సందర్భంగా వచ్చిన లింకులను బాధితుడు ఓపెన్ చేయగా మూడు బ్యాంకు ఖాతాల నుంచి 41 విడతలుగా 7.88 కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. అయితే దీని తరువాత లాభాలతో కలిపి 11 కోట్ల రూపాయలు వచ్చాయని సైబర్ నేరగాళ్లు నమ్మించగా అదంతా మోసమని తేలింది. దీంతో తాను మోసపో యానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. కాగా బాధితుడి బ్యాంకుల నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన నగదు దేశ వ్యాప్తంగాఅనేక బ్యాంకుల్లో గలమ్యూల్ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు మళ్లించినట్లు తేలింది. మ్యూల్ ఖాతాదారులను విచారించసాగారు.

## ఐర్లాండ్‌లో భారత యువతిపై దాడి



**డబ్లిన్, అక్టోబర్11:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో భారతయువతి స్వాతివర్మకు ఎదురైన భయానక సంఘటన ఇటీవల దేశవిదేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. అక్టోబర్ 8నజిమ్ నుంచి ఇంటికి తిరిగి నడిచే సమయంలో ఆమెపై గుర్తు తెలియని మహిళ అనూహ్యంగా దూషణలు, తన ఇన్‌స్టాలో వీడియోను పోస్ట్ చేసిన స్వాతి నేను ప్రతిరోజూ నడుచుకుంటే వెల్లే వీధిలోనా అస్థిత్వం, ఉనికి నిరూపించుకోవాల్సిన అవసరం వస్తుందని ఎప్పుడూఅనుకోలేదు. నాజిమ్ వెలుప ల ఓ మహిళ నన్ను ఆపి ఎందుకు ఐర్లాండ్‌లో ఉన్నావని అడిగి, భారత్‌కు వెళ్లిపో అనిచెప్పింది. ఆమె అలా అనేసరికి కొన్ని సెకెన్లు నేను షాక్‌లో నిలబడిపోయాను. తర్వాత నాను నేనుగా సర్దిచెప్పుకున్నాను. ఆమె మాటలను రికార్డు చేసి, ఎందుకు షేర్‌చేశానంటే జాతివివక్ష, భయపెట్ట డం, ద్వేషం ఇంకా మన వీధులలో స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. ఇలా ఎవరికీ జరగకూడదు అని శ్వేత తెలిపారు. మానసిక అనారోగ్యంతో ఉన్నట్టు కనిపిస్తుంది. ఆమెను చూస్తే మానసిక అనారోగ్యంతో ఉన్నట్టు కనిపిస్తుంది. ఆమెకు సహాయం అవసరమైతే అందించడానికి, నేను దీన్నిఇక్కడ పోస్ట్ చేస్తున్నాను అని పేర్కొన్నారు. "నా జిమ్ సెషన్ ముగిసిన తర్వాత గత రాత్రి దాదాపు 9 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగొస్తున్నాను. నేను ఉంటున్న ఇంటికి కొద్ది అడుగుల దూరంలో ఉండగా రోడ్డు దాటుకుంటూ వచ్చిన ఓ మహిళ నన్ను పిలిచి ఆగమని చెప్పింది.. ఆమె దారితప్పిపోయిందేమో అనుకున్నాను. కానీ ఆమె నా దగ్గరికి వచ్చిన వెంటనే, ఆమె మాటలలో మార్పు వచ్చింది. అహంకారమైన నవ్వుతో "నీవు ఐర్లాండ్‌కు ఎందుకు వచ్చావు? ఇక్కడ ఏమి చేస్తున్నారు? భారతదేశానికి తిరిగి ఎందుకు వెళ్ళవు?" అడిగింది. ఆమెకు మద్దతుగా పోస్ట్‌లు షాక్‌లో నేను శాంతంగా ఉండడానికి ప్రయత్నించి నేను ఇక్కడ పని చేస్తాను, ఇక్కడ ఉండటం ఇష్టం" అని చెప్పాన్న" అని తెలిపింది. ఆమె మరింత దగ్గరికి వచ్చి "నీ వద్ద వీసా ఉందా? ఇల్లు అద్దెకు తీసుకున్నావా లేదా సొంతదా? ఇంకా భారత్ ప్రజలకు స్వేచ్ఛ ఇస్తుందా? అని ప్రశ్నించింది" అని స్వాతి వివరించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు. ఆమెకు మద్దతుగా పోస్ట్‌లు పెడుతున్నారు. మీకు ఎదురైన అనుభవానికి చింతిస్తున్నామని, మీ అస్థిత్వం గురించి ఎవరికీ సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదని కామెంట్ చేశారు. అయితే, ఐర్లాండ్‌లో ఇంతకు ముందు కూడా భారతీయులకు ఇలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. జాత్యాహంకార వ్యాఖ్యలు చేసింది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో లీక్ అవ్వడంతో, విస్తృతంగా చర్చలకు, విమర్శలకు మారింది.



## ఘనంగా నార్నే నితిన్ వివాహం పెళ్లిలో తారక్ సందడి



**టాలీవుడ్, అక్టోబర్11:** టాలీవుడ్‌లో మరో ఆనందోత్సవం జరిగింది. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ బావమరిది, యువ నటుడు నార్నే నితిన్ ఓ ఇంటివాడయ్యారు. శివానీ అనే యువతితో ఆయన వివాహం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్ శివారులోని శంకర్‌పల్లిలోని ఒక ప్రైవేట్ ఫార్మ్‌హౌస్‌లో ఈ వివాహ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించారు. సినీ, రాజకీయ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహం పూర్తిగా సాంప్రదాయ వైభవంతో సాగింది. వేడుకలో జూనియర్ ఎన్టీఆర్, ఆయన సతీమణి లక్ష్మీ ్మ ప్రణతి, పిల్లలు అభయ్ రామ్, భార్గవ్ రామ్ కలిసి హాజరై కుటుంబానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో పాటు, సినీ రంగం నుండి పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అందంగా అలంకరించిన మండపం, పూలతో నిండిన వేదిక, సంగీతం, నృత్యం ఈ సమ్మేళనం పెళ్లి వేడుకను మరింత మధురంగా మార్చింది. వధువు శివానీ నెల్లూరు జిల్లాకు చెందిన వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూప దంపతుల కుమార్తె. ఆమె కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. అంతేకాకుండా ఆమె టాలీవుడ్ సీనియర్ హీరో దగ్గుబాటి వెంకటేశ్‌కు బంధువుల అమ్మాయి కావడం విశేషం. ఈ వివాహం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిదీంతో ఈ వివాహం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. గతేడాది నవంబర్ 3న నితిన్, శివానీల నిశ్చితార్థం హైదరాబాద్‌లో జరగ్గా, ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. "మ్యాడ్" సినిమాతో 2023లో హీరోగా పరిచయమైన నార్నే నితిన్, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత "ఆయ్", మ్యాడ్ స్క్వేర్" వంటి చిత్రాలతో వరుస విజయాలు అందుకుని ఇండస్ట్రీలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇటీవలే రాజావారు"సినిమాతో ప్రేక్షకులను పలకరించారు. ప్రస్తుతం నితిన్‌శివానీల పెళ్లికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ నెటిజన్లు, అభిమానులు పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. దీంతో అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది.

## ప్రదీప్ రంగనాథన్ తాజా సినిమా డూడ్ అక్టోబర్ 17 విడుదల




**టాలీవుడ్, అక్టోబర్11:** తాజా తమిళ చిత్రం డూడ్"లో ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. కొత్త దర్శకుడు కీర్తిశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా అక్టోబర్ 17, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, హాస్యం, ఎమోషన్స్ రెండింటినీ కలిపిన సృజనాత్మక చిత్రంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రదీప్ మాట్లాడుతూ, డూడ్ సుమారు 70భాగం లవ్ టుడే వంటి లవ్ స్టోరీగా ఉంటుంది, కానీ ఇందులో ఎమోషనల్ అంశాలు చాలాఎక్కువ. సినిమా ప్రారంభం నుంచి 20వ నిమిషం వరకు ఎమోషనల్ జర్నీ మొదలవుతుంది. ఇది కేవలం యువతకే కాక, కుటుంబ ప్రేక్షకుల కోసం కూడా రూపొందించబడింది. "సామాజిక సమస్యపై సీరియస్ సందేశం కామెడీ, ఎమోషన్స్, మరియు సీరియస్ సందేశాన్నిసరిగ్గా సమన్వయం చేస్తూ, ప్రేక్షకులకు ఒక గతిపరిపూర్ణ అనుభవం ఇవ్వడానికి దర్శకుడు ప్రయత్నిస్తున్నారు. డూడ్ సినిమా కేవలం ఒక యూత్ ఎంటర్‌టైనర్ మాత్రమే కాదు, ఇంట్లో జరిగే సమస్యలపై చర్చించే కుటుంబ కథా చిత్రం. నవ్వులు పంచుతూ, సమాజానికి అవసరమైన సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా, అక్టోబర్ 17న సినిమా థియేటర్లలో విడుదల అవుతుంది.

## ఆరుగురు కొత్త కంటెస్టెంట్లు ఎంట్రీ

**టాలీవుడ్, అక్టోబర్08:** స్టార్ మాలో ప్రసారమవుతున్న బిగ్ బాస్ తెలుగు సీజన్ 9ఐదో వారంలోకి అడుగుపెట్టింది. ప్రతి సీజన్ మొదటి కొన్ని వారాల్లోనే ప్రేక్షకులలో ఉత్సాహం తారాస్థాయికి చేరుతుంటుంది. కానీ ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. గత సీజన్లతో పోలిస్తే ఈ సీజన్‌లో వినోదం, టాస్కులు, కంటెస్టెంట్ల ఎనర్జీ స్థాయి అంతగా ఆకట్టుకోవడం లేదనే విమర్శలు సోషల్ మీడియాలో విస్తృతంగా వినిపిస్తున్నాయి. హౌస్‌లోని కంటెస్టెంట్లు ఎక్కువగా, సేఫ్‌గేమ్ ఆడుతున్నారని, ఎలాంటి ఘర్షణలు లేకపోవడంతో షో ఆసక్తిని కోల్పోతోందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దీంతో షోపై మళ్లీ హైప్ పెంచేందుకు బిగ్ బాస్ నిర్వాహకులు కొత్త ప్లాన్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఈ ఆదివారం షోలో భారీ ట్విస్ట్ రాబోతోందట. వైల్డ్ కార్డ్ ఎంట్రీల రూపంలో కొత్తగా ఆరుగురు కంటెస్టెంట్లు హౌస్‌లోకి అడుగు పెట్టబోతున్నారని టాక్. ఇప్పటికే ఫైర్ స్టోర్మ్" పేరుతో కొత్త టాస్క్ కూడా ప్రారంభమైంది. బిగ్ బాస్ హౌస్‌లోకి ఎంట్రీ ప్రస్తుతం హౌస్‌లో ఉన్న కంటెస్టెంట్లు ఈ ఎంట్రీలను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఈసారి బిగ్ బాస్ హౌస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న ఆరుగురిలో ఇద్దరు సెన్సేషనల్ స్టార్‌లు ఉండగా, మిగతా నలుగురు కొత్త ఫేస్‌లు. వీరిలో ముఖ్యంగా సోషల్ మీడియా సెలబ్రిటీ దివ్వెల మాధురి పేరు హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో కలిసిసోషల్ మీడియాలో రీల్స్, వీడియోలతో హల్‌చల్ చేసిన ఆమె ఇప్పుడు బిగ్ బాస్ హౌస్‌లోకి రావడం ఖాయమని తెలుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో పాపులర్ అయిన అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమ్ రమ్య మోక్ష కూడా వైల్డ్ కార్డ్ ద్వారా ఎంట్రీ ఇవ్వబోతుందనే సమాచారం ఉంది. రమ్య గ్లామర్, ట్రోల్స్, పికిల్స్ వీడియోలతో సోషల్ మీడియాలో సెన్సేషన్ అయింది. వైల్డ్ కార్డ్ లిస్టులో ఆమె ఎంట్రీ షోకు




గ్లామర్ యాంగిల్ పెంచుతుందని నిర్వాహకులు భావిస్తున్నారట. అలాగే టీవీ మరియు సినీనటి అయేషాజీనత్, యూట్యూబర్ నిఖిల్‌నాయర్, ఇన్ఫ్లూయెన్సర్ గౌరవ్ గుప్తా, కమెడియన్ ప్రభాస్ శ్రీను పేర్లు కూడా వైల్డ్ కార్డ్ లిస్టులో ఉన్నాయి. అయితే చివరిక్షణంలో ఎవరుహౌస్‌లోకి అడుగు పెడతారో అనేది ఆదివారం ఎపిసోడ్‌తో క్లారిటీ రానుంది. గత సీజన్‌ల మాదిరిగా ఈసారి కూడా బిగ్ బాస్ నిర్వాహకులు వీక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు ఆ హైప్ రాకపోవడంతో, వైల్డ్ కార్డ్ ఎంట్రీలు షోకి కొత్త ఊపుని తెచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరి ఈ కొత్త కంటెస్టెంట్లు బిగ్ బాస్ హౌస్‌లో ఎలాంటి గేమ్ ఆడతారు? షోకు కొత్త ఎంటర్‌టైన్‌మెంట్ తెస్తారా? అనే ఆసక్తి ఇప్పుడు ప్రేక్షకులలో నెలకొంది. మరి బిగ్ బాస్ ప్రియులు ఈ ఆదివారం ఎపిసోడ్ మిస్ కావొద్దు, ఎందుకంటే ఇది "వైల్డ్ కార్డ్ స్టార్మ్" అని చెప్పవచ్చు!

## ఎక్స్‌పోజింగ్ ఫోటోస్ వైరల్.. ప్రియాంక తీవ్ర హెచ్చరిక

**టాలీవుడ్, అక్టోబర్11:** పియాంక అరుళ్ మోహన్ చెన్నైలో పుట్టి పెరిగిన ఈ బ్యూటీ సినీ ప్రపంచంలోకి ప్రవేశం నాని సరసన గ్యాంగ్ లీడర్ చిత్రంతో చేసింది. ఆ చిత్రంతోనే ఆమెకు టాలీవుడ్‌లో ఒక గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత శర్వానంద్‌తో కలిసి నటించిన శ్రీకారం చిత్రంలో ప్రేక్షకుల మన్ననలు పొందింది. అలాగే నానితో నటించిన సరిపోదా శనివారం సినిమాలోనూ ఆమె క్యూట్ లుక్స్, అద్భుతమైన అభినయం ద్వారా మంచి ఫాలోయింగ్ ఏర్పరుచుకుంది. ఇటీవల పవన్ కళ్యాణ్ భార్యగా కన్మణి అనే పాత్రలో ఆకట్టుకుంది ప్రియాంక మోహన్. ఆ చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో తెలుగులో ఆమెకు మరిన్ని అవకాశాలు తలుపు తడుతున్నాయి. తెలుగులో ఎప్పటినుంచో సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఆమెకు ఓజీ రూపంలో మంచి హిట్ లభించింది. ఈ చెన్నై బ్యూటీకి తెలుగులో అవకాశాల పరంపర మొదలైందనుకుంటుండగానే, ఆమెకు సోషల్ మీడియా నుంచి తీవ్ర అసహనాన్ని కలిగించే షాక్ తగిలింది. బయట, సినిమాల్లోనూ ఆమె ఎంత



పద్ధతిగా ఉంటుందో అందరికీ తెలిసిందే. అలాంటిది సోషల్‌మీడియాలో ఆమె మొహంతో కొన్ని ఫేక్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా హీరోయిన్ ఎవరంటే?



విజయ్ దేవరకొండ అభిమానులకు మరోసారి సంబరాలను పంచే వార్త వచ్చింది. బాక్సాఫీస్ వద్ద భారీ హిట్స్ అందించిన తర్వాత, కొంత గ్యాప్ తీసుకుని ఆయన తన కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. దిల్ రాజు నిర్మాణ సంస్థలో తెరకెక్కబోయే ఈ సినిమాకు "రాజావారు రాణిగారు"ఫేమ్ రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్, డ్రామా, మాస్ ఎలిమెంట్స్ మేళవింపుగా ఉండే ఈ చిత్రం రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఈసినిమా ప్రకటించినప్పటి నుంచేఅంచనాలునెలకొన్నాయి. కత్తి నేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే.."అనే పంచ్ లైన్‌తో, కత్తి పట్టుకున్న రక్తంతో తడిచిన చేయి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇప్పటికే విడుదల చేసి ప్రేక్షకుల్లోఆసక్తి పెంచారు. సినిమా రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో నడవనుందని విజయ్ గతంలో వెల్లడించాడు. ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌కి మూవీ యూనిట్ అంతా హాజరవగా, అక్కడ నుంచి లీకైన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రత్యేకంగా ఈ ఈవెంట్‌కి కీర్తి సురేష్ హాజరుకావడం, ఈ సినిమాలో ఆమెనే హీరోయిన్ అని గట్టి సంకేతాలు ఇస్తోంది. గతంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఉండనుందని రూమర్లు రాగా, ఇప్పుడు ఈ పిక్‌తో క్లారిటీ వచ్చినట్టే అని అంటున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తైన నేపథ్యంలో త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. విజయ్ దేవరకొండ మాస్ మేనరిజం, బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు మరోసారి పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనపించనున్నారని టాక్. ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో ఇక కీర్తి సురేష్ వంటి టాలెంటెడ్ నటితో ఈ జోడీ ఫ్రెష్ ఫీల్ ఇవ్వడంతో పాటు సినిమా క్రేజును పెంచుతోంది. లైగర్, ఖుషి లాంటి సినిమాల తర్వాత విజయ్ దేవరకొండకు సరైన హిట్ దక్కలేదు. అయితే ఈసారి దర్శకుడు, కథతో పాటు బలమైన టెక్నికల్ టీమ్‌ను రెడీ చేసినట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌తో విజయ్ మళ్లీ ఫామ్‌లోకి వస్తాడా? అన్న ఆసక్తికర ప్రశ్నకు సమాధానం త్వరలోనే లభించనుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ మూవీపై అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

## డబ్ల్యూటీసీ లో చరిత్ర సృష్టించిన గిల్

**న్యూఢిల్లీ, అక్టోబర్11:** భారత క్రికెట్‌లో మరో చారిత్రాత్మక ఘనత నమోదైంది. టీమిండియా యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత బ్యాటింగ్‌తో కొత్త రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న వెస్టిండీస్ రెండో టెస్టులో సెంచరీ బాదిన గిల్, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)చరిత్రలో అత్యధిక శతకాలు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఈ విజయంతో అతని పేరు భారత క్రికెట్ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడింది. ఈ క్రమంలో అతను పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. డబ్ల్యూటీసీలో శుభ్‌మన్ గిల్10 శతకాలు నమోదు చేశాడు. ఈ ఏడాది కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు ఇది ఐదో సెంచరీ. విరాట్ కోహ్లి తర్వాత ఈ ఘటన సాధించిన భారత టెస్ట్ కెప్టెన్‌గా గిల్ నిలిచాడు. 2017, 2018లో విరాట్ కోహ్లి కెప్టెన్‌గా ఐదేసి సెంచరీలు నమోదు చేశాడు. డబ్ల్యూటీసీలో శుభ్‌మన్ గిల్ 10 సెంచరీలతో 2826 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతను రిషభ్ పంత్‌ను అధిగమించాడు. పంత్ 6 శతకాలతో 2731 పరుగులు చేయగా.. రోహిత్ శర్మ 9 సెంచరీలతో 2716, విరాట్ కోహ్లి 5 సెంచరీలతో 2617, రవీంద్ర జడేజా 5 సెంచరీలతో 2505 పరుగులు చేశాడు. రెండో భారత బ్యాటర్‌గా కూడా గిల్ రికార్డు 71 ఇన్నింగ్స్‌ల్లోనే శుభ్‌మన్ గిల్ 10 శతకాలు నమోదు చేయడం గమనార్హం. కెప్టెన్‌గా అత్యంత వేగంగా 5 శతకాలు నమోదు చేసిన రెండో భారత బ్యాటర్‌గా కూడా గిల్ రికార్డు సాధించాడు. సునీల్ గవాస్కర్ 10 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధిస్తే. గిల్ 12 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనతను అందుకున్నాడు. విరాట్ కోహ్లి 18 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 26 ఏళ్ల వయసులోనే 19 శతకాలు తన పేరిట లిఖించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో



134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్(196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 43), ధ్రువ్ జురెల్(79 బంతుల్లో 5 ఫోర్లతో 44), కేఎల్ రాహుల్(54 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్(3/98) మూడు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి లక్ష రూపాయలు




**హైదరాబాద్, అక్టోబర్11:** రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిజంగా ఇది షాకింగ్ వార్తే అని చెప్పవచ్చు. వారి ఖాతాలో జమ అయిన రూ.లక్ష వెనక్కితిరిగి ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశాలుజారీచేస్తున్నారు. తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలును వేగవంతం చేసింది. తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇళ్లు మంజూరు చేసింది. వీటిల్లో చాలా వరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. త్వరలోనే గృహ ప్రవేశం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరి కొన్ని చోట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం నియమాలకు అనుగుణంగా. ఇంటి నిర్మాణం ప్రకారందశల వారీగా అధికారులు లబ్ధిదారుల ఖాతాలోనగదు జమచేస్తున్నారు. ఇదిలాఉండగా.. అధికారులు కొందరులబ్దిదారుల ఖాతాలో జమచేసిన రూ.లక్ష వెనక్కితిరిగిఇవ్వాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఖాతాల్లో పొరపాటున ఆదనరంగా రూ.లక్ష చొప్పున జమ అయ్యాయని సమాచారం. ఈ విషయం కాస్త, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ అధికారుల దృష్టికి రావడంతో.. వారు దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. అదనంగా ఖాతాలో రూ.లక్ష జమ అయిన లబ్దిదారులు ఆ మొత్తాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాల్సిందిగా అధికారులు ఆదేశాలు జారీ చేశారని సమాచారం. రూ.లక్ష జమ అయిన లబ్దిదారుల్లో ఇలా అదనంగా రూ.లక్ష జమ అయిన లబ్దిదారుల్లో. అత్య ధికంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 157 మందిఉన్నారని తెలుస్తోంది. ఆతర్వాత రంగారెడ్డిజిల్లాలో119మంది. నిజామాబాద్ జిల్లాలో 91 మంది లబ్దిదారుల ఖాతాల్లో ఆదనంగా డబ్బులు జమ అయ్యాయి. కొందరి ఇప్పటికే ఈమొత్తాన్ని తిరిగిరాబట్టినట్లు సమాచారం.

## అతడికి సపోర్టు గా నేనున్నా: గంభీర్




**న్యూఢిల్లీ, అక్టోబర్11:** టీమిండియా మాజీ క్రికెటర్, ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. న్యూజిలాండ్‌తో జరిగిన సుదీర్ఘ ఫార్మాట్ సిరీస్‌లో భారత జట్టు ఎదుర్కొన్న ఓటమిపై గంభీర్ స్పందిస్తూ, ఆ పరాజయం తనను జీవితాంతం వెంటాడుతుందని చెప్పాడు. సొంత నేలపై ఆడినప్పటికీ ఆ మ్యాచ్‌ను కోల్పోవడం టీమిండియాకు పెద్ద దెబ్బగా మారిందని పేర్కొన్నాడు. "ఆ ఓటమిని మర్చిపోవడం అసాధ్యం. నేను నా ఆటగాళ్లకు కూడా ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తాను. ఎందుకంటే ఇలాంటి ఓటములు జట్టును మరింత బలంగా తయారు చేస్తాయి" అని గంభీర్ అన్నారు. రాహుల్ ద్రవిడ్ అనంతరం టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతమ్ గంభీర్. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఆసియా కప్ 2025 టోర్నీల్లో టీమిండియాను విజేతగా నిలిపాడు. కానీ సుదీర్ఘ ఫార్మాట్‌లో మాత్రం గంభీర్ హెడ్ కోచ్‌గా ఘోర పరాజయాలను చవిచూసాడు. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే అతని పర్యవేక్షణలో టీమిండియా సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో క్లీన్ స్వీప్‌అయ్యింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై క్లీన్ స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ సందర్భంగా రెండో రోజు ఆట లంచ్ బ్రేక్‌లో అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గంభీర్.. డబ్ల్యూటీసీ ఛాంపియన్‌గా నిలవాలంటే విదేశాల్లో కూడా రాణించాలని చెప్పాడు. "వరల్డ్ బెస్ట్ టెస్ట్ టీమ్‌గా ఎదగాలంటే సొంతగడ్డపైనే కాకుండా విదేశాల్లోనూ ఆధిపత్యం కనబర్చాలనేది నా ఆలోచన. సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయిస్తే సరిపోతుందనేఈ యువ జట్టు ఆ ఆలోచనను అమలు చేసింది. అత్యంత కఠినమైన ఇంగ్లండ్ పర్యటనలో పెద్దగా అనుభవం లేని మా యువ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఫలితం ఎలా ఉన్నా.. ప్రతీ రోజు మా ఆటగాళ్లు పోరాడిన తీరు అద్భుతం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించాలంటే సొంతగడ్డపై ఆధిపత్యం చెలాయిస్తే సరిపోతుందనే సిద్దాంతాన్ని నేను నమ్మను. ఎందుకంటే సొంతగడ్డపై మాత్రమే రాణిస్తే. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా నిలిచేందుకు ఏ మాత్రం అర్హులు కారు. కోచ్‌గా న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. పదే పదే మా ఆటగాళ్లకు గుర్తు చేస్తూ ఆ ఓటమిని మర్చిపోకూడదు కూడా. ఈ ఓటమిని మా ఆటగాళ్లకు పదే పదే గుర్తు చేయాలి. ఓటమిని మరిచి ముందుకు వెళ్లడం ముఖ్యమే. కానీ కొన్నిసార్లు గతాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఎందుకంటే గతాన్ని మర్చిపోతే తేలికగా తీసుకోవడం మొదలుపెడుతారు.